---

వధువేమో అలమేలు వరుడట శ్రీవారు మనువాడి కలిశారు చెలిమి కలిమి ఒకరి కొకరు

ఈ జంటను దీవించగ దేవతలందరి నోటను పలికెను చల్లని మాట

శతమానంభవతి శతమానంభవతి శతమానంభవతి శతమానంభవతి శతమానంభవతి

మీసకట్టు కుంకుమబొట్టు కంచిపట్టు పంచెకట్టు

అల్లుకుంది అనుబంధం మమతలు ముడివేస్తూ

తను తన తాళిబొట్టు ఆమె తన ఆయువు పట్టు

ఏకమైనది దాంపత్యం ఏడడుగులు వేస్తూ

నాలో సగం నీవంటూ నీలో సగం నేనంటూ

జనుమలు జతపడు వలపున ఇరు ఇరు మనసులు

కోక తలపుగ కలగలిసిన ఒక తనవుకు

శతమానంభవతి శతమానంభవతి శతమానంభవతి

అందగాడు అందరివాడు అందుబాటు బంధువు వీడు

రేవు పక్క రేపల్లెకు నచ్చిన చెలికాడు

పంచదార నవ్వుల వాడు పాతికేళ్ళ పండుగ వీడు

తాతయ్యకు నానమ్మకు నమ్మిన చేదోడు

ఉగ్గుపాలే గోదారై ఊపిరి గాలే గోదారై

గల గల పరుగుల కలలుగా అలలెగసిన తన వయసుకు

నలుపెరగని పసిమనసుకు

శతమానంభవతి శతమానంభవతి శతమానంభవతి

www.telugulyrics.org